తొలి సమయం

ఆదివారం , 25 - 1 -2026

## రహదారి భద్రత వారోత్సవాలు




**తొలి సమయం, ఇల్లందు ;జనవరి, 24**

ఇల్లందు లో రోడ్డు భద్రత మహోత్సవాలు, అర్రైవ్ , అలైవ్ కార్యక్రమంలో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా ఇల్లందు బస్టాండ్ ఏరియాలో నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఇల్లందు డిఎస్పి చంద్రభాను, సీఐ తాటిపాముల సురేష్, ఎస్సై హసీనా, డిపో ఇన్చార్జి సునీత ఈరోజు ఆర్టీసీ డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులు, డ్రైవర్లు, ప్రజలకు అవగాహన కల్పించే విధానంగా ట్రాఫిక్ రూల్స్ పాటిధం రోడ్డు ప్రమాదాలు నివారిద్దాం. అనే ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే, డి.ఎస్.పి లు మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాలు నివారించడానికి వాహనదారులు హెల్మెట్, సీటుబెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని, మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ సిగ్నల్స్, జీబ్రా క్రాసింగ్, లైన్ డిసిప్లిన్ పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని సూచించారు.అలాగే కుటుంబ సభ్యులకు, స్నేహితులకు కూడా ఈ నియమాల ప్రాముఖ్యతను తెలియజేయాలని అధికారులు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరిస్తేనే రోడ్డు ప్రమాదాలను నివారించి, ప్రాణాలను కాపాడుకోవచ్చని అన్నారు.ఈ సందర్భంగా వాహనదారులు, డ్రైవర్లు, ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించి, అర్రైవ్ ,అలైవ్ అంటే ఇంటి నుండి సురక్షితంగా వెళ్లి, సురక్షితంగా తిరిగి ఇంటికి చేరుకోవడమేనని స్పష్టం చేశారు.

## పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే శ్రీకోరం కనకయ్య



**తొలి సమయం,ఇల్లందు;జనవరి, 24**

ఇల్లందు మున్సిపాలిటి పరిధిలోని 11,14,16,17,19 వార్డులలో 1కోటి73లక్షల రూపాయల నిధులతో నూతన సిసిరోడ్డు,డ్రైనేజ్ పనుల శంకుస్థాపనకు ముఖ్య అతిధిగా హజరై శంకుస్థాపన చేసిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య .వారి వెంట ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు.టౌన్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్,పులి సైదులు,మాజీ మున్సిపల్ చైర్మెన్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు అక్కిరాజు గణేష్,మాజీ వైస్ ఎంపిపి ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మెన్లు జానిపాషా,,నాయకులు మదుగు సాంబమూర్తి, సర్పంచ్ లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి స్కూల్ బస్సులు నడిపించాలని జీఎంకు వినతిపత్రం అందజేశిన గుర్తింపు సంఘం: ఎఐటియుసి




**తొలి సమయం, ఇల్లందు;జనవరి, 24**

గత మూడు నెలల నుంచి సింగరేణి స్కూల్ బస్సులు ఆపివేయడం మూలాన విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదురు కొంటున్నారని బస్సులు నడిపించాలని స్థానిక జనరల్ మేనేజర్ వీసం కృష్ణయ్య కి వినతిపత్రం అందజేశిన గుర్తింపు సంఘం ఎఐటియుసి ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి మాట్లాడుతూ గత మూడు నెలలుగా బస్సులు ఆపివేయడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా బస్సులను సీజ్ చేయడం జరిగిందని వాటి స్థానంలో యాజమాన్యం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలిసిన అవసరం ఉంది కానీ నేటికీ యాజమాన్యం చేయక పోవడం వల్ల విద్యార్థులు సొంత ఖర్చులతొ స్కూలుకు వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని ఇల్లందు మండలం 21 పిట్,24 ఏరియా, సట్పిట్ బస్తి, సబ్ జైల్ బస్తి, ఇల్లందు టౌన్ నుంచి విద్యార్థులు స్కూలుకు హజరవుచున్నారు వారు ఆర్థిక వేసులుబాటు లేని వారు చాలా మంది ఉన్నారు స్కూలుకు రావడం కోసం ఒక్క ఒక్క విద్యార్థి సుమారుగా 1500 రుపాయలు ఆటోలకు చెల్లించి వస్తున్నారని వారు ఆవేదన వ్యక్తంచేశారు విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను యాజమాన్యం పరిష్కరించాలని వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వారు యాజమాన్యంను డిమాండ్ చెశారు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్,క్లర్కల్ స్టాఫ్ ఇంచార్జి షెక్ ముస్తఫా,ఎఐటియుసి జిల్లా సమితి సభ్యులు గుగులోత్ కృష్ణ, ఫిట్ కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, నూనె శ్రీనివాస్, దాట్ల వేంకటేశ్వర్లు,తిలక్ నగర్ ఉప సర్పంచ్ షెక్ ఖాసీం, వార్డు మెంబర్ బాషపాక రవి తదితరులు పాల్గొన్నారు